గ్రూప్స్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం షురూ

కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చొరవతో ఏర్పాటు

అంబర్‌పేట, మార్చి 7: గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మధ్యాహ్న భోజన సదుపాయాన్ని కల్పించారు. ఉదయం చదువుకోవడానికి లైబ్రరీకి వచ్చి మళ్లీ రాత్రి వరకు ఇక్కడే ఉండి చదువుకుంటున్న వారు ఆకలితో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి ఈ సదుపాయాన్ని కల్పించారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ ఇంద్ర ప్రస్థకాలనీలో గల లైబ్రరీలో శుక్రవారం ఈ భోజన సదుపాయాన్ని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో కాలనీలో పర్యటనకు వచ్చినప్పుడు ఇంద్రప్రస్థ కాలనీ లైబ్రరీని సందర్శించడం జరిగిందని, ఆ సమయంలో పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి వివరాలు తెలుసుకున్న తర్వాత మధ్యాహ్నం భోజన వసతి కల్పించాలనే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ అధికారులను అడిగి ఈ భోజన వసతిని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రోజు 50 మందికి రూ.5 కే భోజనాన్ని అందించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉన్నన్ని రోజులు ఈ సదుపాయం ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి.రమేశ్, గ్రంథపాలకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం కాచిగూడ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సచిన్ కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు.

– కాచిగూడ, మార్చి 7

గౌలిగూడలో ఆనంద్ కుమార్‌గౌడ్ పర్యటన

అధికారులతో కలిసి పర్యటిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ కుమార్‌గౌడ్

అబిడ్స్ మార్చి 7: గౌలిగూడలో నెలకొన్న సీవరేజీ, కలుషిత నీటి సరఫరా సమస్యలు త్వరలో పరిష్కారం కానున్నాయని గోషామహల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. స్థానికు అభ్యర్థన మేరకు శుక్రవారం ఆయన సుల్తాన్ బజార్ వాటర్‌వర్క్స్ మేనేజర్ సాయి మల్లిక్‌తో కలిసి గౌలిగూడలో పాద యాత్ర నిర్వహించి సీవరేజీ, కలుషిత నీటి సమస్య లను పరిశీలించారు. గౌలిగూడ బస్ డిపో వద్ద గల లాడ్జీలు హోటళ్ల కారణంగా సమస్యలు తలెత్తుతున్నట్లు వివరించారు. ప్రత్యేక పైప్ లైన్ కు అయ్యే వ్యయాన్ని సంబంధిత లాడ్జీలు హోటల్‌ల యాజమాన్యాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆనంద్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన వాటర్ వర్క్స్ మేనేజర్ వెంటనే గౌలిగూడలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. వాట ర్‌వర్క్స్ ఇన్స్పెక్టర్ సంతోష్, దినేశ్ సిక్వాల్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గోల్నాకలోని ప్రభుత్వ భూమిని కాపాడాలి

గోల్నాక, మార్చి 7: అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ కమలానగర్‌లో మూసీకి సమీపంలో ఉన్న మూడు ఎకరాల భూమిని కబ్జాదారుల నుంచి కాపాడి అభివృద్ధి చేయాలని కార్పొరేటర్ దూసరి లావణ్య (శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యమంత్రిని కోరారు. శుక్రవారం ఆమె రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. కమలానగర్ బస్తీలో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆభూమిని కాపాడి ఆ స్థలంలో ప్రభుత్వం పార్కు ఏర్పాటుతో పాటు స్థానికులకు ఉపయోగపడే విధంగా మినీ ఫంక్షన్ హాల్‌ను నిర్మించాలని ఆమె రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిజిస్టర్ పోస్ట్ చేసినట్లు తెలిపారు.

ఆకట్టుకున్న బదిర విద్యార్థుల నృత్య ప్రదర్శన

విద్యానగర్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (ఆంధ్ర మహిళాసభ)లో చదువుకుంటున్న బదిర విద్యార్థుల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రధానంగా విద్యార్థులు ప్రదర్శించిన రామాయణం విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో డీడీవీటీఆర్‌సీ ప్రెసిడెంట్ ఉషాకందా, చైర్ పర్సన్ ఉషారెడ్డి, సెక్రటరీ సునంద, ప్రిన్సిపాల్ ఆకుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మార్చి 7

శీతల్ చౌహాన్‌కు మహిళారత్న పురస్కారం

అవార్డును ప్రదానం చేస్తున్న బాలకృష్ణారెడ్డి

అబిడ్స్ , మార్చి 7 : ప్రతి మహిళ అనుక్షణం అప్రమత్తంగా అడుగు ముందుకేయాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం అందిస్తున్న 'మహిళా రత్న పురస్కార్ 2025' ను రోడ్డు రవాణాశాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీతల్ చౌహాన్‌కు వి. బాలకృష్ణ రెడ్డి ప్రదానం చేశారు. యోగా ట్రైనర్, జాయ్ ఆఫ్ యోగా డైరెక్టర్, సంస్థ ట్రెజరర్ నాగలక్ష్మి, ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మిని స్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి తేజ, ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అక్తర్ అలీ .తెలంగాణ కౌన్సిలర్ ఎడ్యుకేషన్ సిబ్బంది, సంస్థ కోఆర్డినేటర్లు సి. రాజేందర్ ముదిరాజ్, సృజన గౌడ్, రేసు వైష్ణవి యాసిన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

పెండింగ్ పనులను చేపట్టాలని వినతి

అంబర్‌పేట, మార్చి 7: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల జాబితాను కూడా అందించారు. ప్రధానంగా మొహిని చెరువు వానీరు, మల్లికార్జుననగర్ ఎస్ఎన్‌డీపీ పనులు, రోడ్ల నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాతబస్తీ నుంచి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.వెంకటేశ్ టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్‌ను కోరారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఆయన కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంకటేశ్ మాట్లాడుతూ పాతబస్తీలో ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న తనకు ఎమ్మెల్సీగా వకాశం ఇవ్వాలని అన్నారు. గత పదకొండు సంవత్సరాలుగా పార్టీకి అంకిత భావంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నానని చెప్పారు.

– అబిడ్స్, మార్చి 7

సూర్య ధనంజయకు ఉమెన్ ఆఫ్‌ది.. అవార్డు ప్రదానం

సూర్య ధనంజయకు అవార్డు ప్రదానం చేస్తున్న ఫారుక్ అలీ ఖాన్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్

సుల్తాన్ బజార్, మార్చి 7: మహిళల స్వాభిమానం, ఆత్మగౌరవం సమాన హక్కుల సాధన కోసం జరుపుకునేదే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి వా మన్‌రావు దేశ్ పాండే అన్నారు. శుక్రవారం అమెరికా చికాగో కు చెందిన సుబేదార్ అమిర్ అలీ ఖాన్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోఠి లోని వీర నారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ విద్యావేత్తలు ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, యాస్మిన్ కౌసర్ కోఆర్డినేటర్లు రాజేందర్ ముదిరాజ్, కుమారి సృజన గౌడ్ కుమారి రేషు వైష్ణవి, కుమారి తాసిల్ సబా తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ కు శాలువా మెమెంటో తో సన్మానించి, ఉమెన్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును ప్రదానం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

కాచిగూడ ఇన్స్పెక్టర్ గా జ్యోత్స్న

కాచిగూడ, మార్చి 7: సెంట్రల్ జోన్ ఉమెన్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న 2004 బ్యాచ్‌కు చెందిన తల్లోజు జోత్స్న నగర కమిషనర్ సీవీ ఆనంద్ ఉత్తర్వుల మేరకు కాచిగూడ ఇన్స్పెక్టర్ గా శుక్రవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, త్వరితగతిన న్యాయం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

మహిళా సాధికారతకు కృషి..

మహిళలను సత్కరించిన ఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ దితరులు

సుల్తాన్‌బజార్,మార్చి 7: తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను నాంపల్లిలోని టీఎన్జీవో భవ నో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ నేత్రుత్వంలో టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా, నగర శాఖ, రంగారెడ్డి జిల్లా శాఖల సహకారంతో ఈ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గాంధీ మెడికల్ కాలేజీ సిటీ సర్జన్ ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డీ డాక్టర్ అనితా భల్లా వేడుకలను టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, అసోసి యేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, జిల్లా అధ్యక్షుడు విక్రమ్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్, నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు బురుగు రవి, శశిధర్, నాగేందర్‌రెడ్డి, కేంద్ర సంఘం ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, ప్రచార కార్యదర్శి శైలజ, మహిళా సభ్యులు మాధవి, అనూరాధ, నిర్మల, గీత, జిల్లా మరియు సిటీ మహిళా సభ్యులు సుజాత, గీత, వరలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, అంతరం వారికి బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.

అధికారులతో కార్పొరేటర్ సమీక్ష సమావేశం

అధికారులతో నిర్వహించిన సమీక్షలో గన్ ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాశ్

అబిడ్స్ మార్చి 7: ఇస్సామియా బజార్ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయమై గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాశ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మార్చి 13 నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి విచ్చే సే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాల ఏర్పాట్లు చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల అధికారులతో పాటు ఏఎమ్ఓహెచ్, ఇంజినీరింగ్, డీజీఎం వాటర్, ఎంటమాలజీ తదితర అధికారులు పాల్గొన్నారు. మార్చి 13 వ తేదీన ప్రారంభమయ్యే నరసింహస్వామి ఉత్సవాలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. 16న స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆరోజు స్వామివారి ఊరేగింపు సందర్భంగా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు అనిల్ గుప్తా , రాకేశ్, సంజయ్ గనాటే, కావ్య, శ్రీకాంత్, ఆశిశ్, శ్రీకాంత్ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాత నేరస్తుడి అరెస్ట్

చాంద్రాయణ గుట్ట మార్చి 7 : దొంగ బుద్ధి ఎన్నటికీ మారదు. వందకు పైగా దొంగతనాలు చేసి ఎన్నోసార్లు జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధిమారని ఓ పాత దొంగ పోలీసులకు మరోమారు పట్టుబడ్డాడు. ఇతడి వద్ద నుంచి 8.3 తులాల బంగారు, 60 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణగుట్ట బండ్లగూడ పోలీసులు శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 17వ తేదీన బండ్లగూడ మహ్మద్‌గూడా లో నివసించే ఇస్మాయిల్ కుటుంబంతో కలిసి ఫామ్ హౌస్ కి వెళ్లారు. మరుసటి రోజు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో దొంగతనం జరిగినట్లు గమనించారు. దీనిపై బండ్లగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా పాత దొంగ మహమ్మద్ సలీం అలియాస్ సునీల్ శెట్టి అలియాస్ ఇబ్రహీం(52)గా గుర్తించారు. అతడిని శుక్రవారం ఉదయం బండ్లగూడ ప్రాంతం లో సౌత్, ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో పట్టుకున్నారు. అతడిని విచారించగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా రెండు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. మూడు దొంగతనాలలో కలిపి 8.3 తులాల ఆభరణాలతోపాటు, అరవై తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అదనపు డీసీపీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఏసీపీ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్, బండ్లగూడ ఇన్స్పెక్టర్ లు సత్తయ్య, శ్రీరామ్ సైదా బాబు, అదనపు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లు దొంగను పట్టుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

కుప్పకూలి నాలాలో పడిపోయిన విద్యుత్ స్తంభాలు

కూలిన విద్యుత్ స్తంభం

అబిడ్స్ , మార్చి 7 : గోషామహల్ ప్రధాన రహదారి నాలా పైకప్పు కూలిపోవడంతో అధికారులు మరమ్మతు పనులను సాగిస్తుండగా అకస్మాత్తుగా రెండు విద్యుత్ స్తంభాలు నాలాలో కూలిపోయాయి. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోవడం షార్ట్ సర్క్యూట్ వలన గోషామహల్, చాక్ నా వాడి, చందన వాడి పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో వ్యాపారులు ఆ ప్రాంతంలో ఉన్న సామిల్లర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

రాకపోకలను పునరుద్ధరించాలి..

నాలా పనులను వెంటనే పూర్తిచేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించాలని వ్యాపారులు, వ్యాపారులు కోరుతున్నారు. 25 రోజులుగా గోషా మహల్ ప్రధాన రహదారిలో వాహనాల రాకపోకలు నిలిపివేయడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై అధికారులకు విజ్ఞప్తి చేస్తే ఇప్పటివరకు కనీసం నాలాలో కూలిపోయిన మట్టిని కూడా ఎత్తివేయలేదని ఇంకా ఎన్నాడు ఎత్తివేసి పూర్తి చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక తీసుకొని నాలా పైకప్పు నిర్మాణ పనులను పూర్తి చేసి రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

గ్రామ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడం హర్షణీయం

సుల్తాన్ బజార్, మార్చి 7: కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ రెవెన్యూ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జేఏసీ చైర్మన్ గోల్కొండ సతీశ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జేఏసీ అహర్నిశలు కృషి చేయడంతోనే ప్రభుత్వం అంగీకారం తెలిపిందని అన్నారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుదరించాలని అనేక సమావేశాలు నిర్వహించి, రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ, ఇతర మంత్రులకు విన్నవించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సానుకూల స్పందన వ్యక్తం చేయడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అధికారుల సంఘం జేఏసీ ప్రధాన కార్యదర్శి హరాలే సుధాకర రావు, అదనపు ప్రధాన కార్యదర్శి పల్లెపాటి నరేష్, జేఏసీ వైస్ చైర్మన్లు పి. సురేశ్ బాబు. చింతల మురళి, ప్రతిభ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి రాజా ఆధ్వర్యంలో పుడమి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన బిర్లా సెన్స్ సెంటర్‌లోని భాస్కర్ ఆడిటోరియంలో శుక్రవారం విభిన్న రంగాలలో ప్రతిభావంతులైన పలువురు మహిళలకు ఇన్‌స్పిరేషనల్ ఉమెన్ నేషనల్ అవార్డులను సినీ నటులు సుమన్, నటి దివ్యవాణి, డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి హాజరై ప్రదానం చేసి సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

అనుమానాస్పద స్థితిలో కారు డ్రైవర్ ఆత్మహత్య

చాంద్రాయణ గుట్ట, మార్చి 7 : అనుమానాస్పద స్థితిలో కార్ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన బహదూర్ పుర పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం వెలుగు చూసిం ది. పోలీసుల వివరాల ప్రకారం.. బహదూర్ పుర అసద్ బాబా నగర్‌లో నివసించే షోయబ్ షరీఫ్ కారు డ్రైవర్. గురువారం రాత్రి గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అర్ధ రాత్రి తర్వాత కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

వెంకటాద్రి రైల్లో మృతదేహం లభ్యం

కాచిగూడ, మార్చి 7: వెంకటాద్రి రైల్లో మృతదేహం లభ్యమైంది. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లా గండికోట రాచపల్లి గ్రామానికి చెందిన నారాయణ 55 సంవత్సరాలు వెంకటాద్రి రైల్లో కాచిగూడ కు వస్తుండగా మార్గమధ్య మల క్పేట-కాచిగూడ రైల్వే స్టేషన్ల మధ్య గుండెపోటుతో నారాయణ మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్వీ రామారావుకు పెండ్యాల స్మారక పురస్కారం

రవీంద్ర భారతి, మార్చి 7 : తెలంగాణ భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో శోభ ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో స్వర చక్రవర్తి పెండ్యాల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రవీంద్ర భారతి లో జరిగిన ఈ కార్యక్రమంలో సినీ విజ్ఞాన విశారద ఎస్.వి.రామారావుకు పెండ్యాల స్మారక పురస్కారం, చలనచిత్ర లక్ష్య లక్షణ విద్వాన్మతాను వర్తి బిరుదును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవ పెద్ది సురేశ్, భాషా సంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, డాక్టర్ వంశీ రామరాజు, లంక లక్ష్మీనారాయణ విచ్చేసి జ్యోతి ప్రజలను చేసి రామారావుకు పెండ్యాల స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు శోభారాణి, పెండ్యాల కూతుళ్లు సుజాత, వనజ, అతిథి గాయకులు బాలకామేశ్వర రావు, మధుర సుధాకర్, అంబాల శ్రీకాంత్, నాగేశ్వరరావు, మల్లాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఛాయాచిత్ర ప్రదర్శన

చార్మినార్, మార్చి 7 : తెలంగాణ నేల సాంస్కృతిక సింగిడి అని, సామాన్యుల జీవితాలలోని విభిన్న కోణాలను తన కెమెరాతో బంధించే కందుకూరి రమేశ్ వైవిధ్యమైన ఫొటోగ్రాఫర్ గుర్తించబడ్డారని సిటీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ విప్లవ్‌దత్త శుక్రవారం తెలిపారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిటీ కాలేజీలో సెలబ్రేటింగ్ ఉమెన్ హుడ్ పేరిట ఏర్పాటు చేసిన రమేశ్ బాబు ఛాయా చిత్ర ప్రదర్శన డా.శుక్లా ప్రారంభించారు. మాట్లాడారు.

వీధి కుక్కల దాడి.. తీవ్ర గాయాలు

గోల్నాక, మార్చి 7: అంబర్ పేటలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గోల్నాకలో ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. కమలానగర్‌లో శుక్రవారం సాయంత్రం 9గంటల సమయంలో వీధి కుక్కల దాడిలో మెడ, చెయ్యి భాగంలో తీవ్రంగా గాయపడిన 19 నెలల వయసుగల చిన్నారి శ్రీలక్ష్మిని చికిత్స నిమిత్తం స్థానిక దవాఖానకు తరలించారు. కాగా... స్థానికులు వీధి కుక్కల బెడదనుండి రక్షించాలని అధికారులను కోరుతున్నారు.

వస్త్ర గోడౌన్ లో అగ్ని ప్రమాదం

చార్మినార్, మార్చి 7 : రంజాన్ సందర్భంగా వ్యాపార నిర్వహణ కోసం సిద్ధం చేసినవ వస్త్ర గోడౌన్ లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ఘటన చార్మినార్ పరిధిలో జరిగింది. అగ్నిమపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రికాబ్‌గంజ్ లోని ప్రగతి సింథటిక్ గార్మెంట్స్ నిర్వాహకుడు కిషోర్ అగర్వాల్ రంజాన్ సందర్భంగా రేడిమేడ్ వస్త్రాలను భారీగా నిల్వచేశారు. శుక్రవారం రాత్రి భవనం లోని కింది అంతస్తులో స్వల్ప విద్యుదాఘాతం ఏర్పడింది. స్థానికులు అప్రమత్తమై మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. ప్రమాదం పెరుగుతూ పై అంతస్తులకు మంటలు వ్యాపిస్తుండడంతో స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. మొఘల్ పుర, హై కోర్ట్, సాలర్ జంగ్ మ్యూజియం, యాకుత్ పుర ఫైర్ స్టేషన్ ల నుంచి కింది ఫైర్ ఇంజన్ లను సంఘటనా స్థలానికి రప్పించి మంటలను అదుపులోకి తీసుకు రావడానికి ప్రయత్నం చేసినట్లు తెలిపారు. సుమారు రూ. 50 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు యజమాని భావిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు ఫిర్యాదు ఎవరూ చేయలేదని చార్మినార్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

అహల్యబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న మురళీమనోహర్

సుల్తాన్ బజార్, మార్చి 7: చత్రపతి శివాజీ మహారాజ్ గురువైన అహల్యబాయి హోల్కర్‌ను నేటి తరం మహిళలు, విద్యార్థినులు ఆదర్శంగా ఈసుకోవాలని ఎన్ సీ ఆర్ టీ మాజీ సభ్యులు మురళీ మనోహర్ అన్నారు. శుక్రవారం ని జాం కళాశాల హాల్‌లో అహల్యబాయి హోల్కర్ 300 జయం తి వేడుకలను పురస్కరించుకొని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రేణుక తదితరులతో కలిసి అహల్యబాయి హోల్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోటీని ఎదుర్కోవాలి..